నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

పొనుగోడు బొమ్మిరెడ్డిపల్లి గ్రామాల్లో పంటలను పరిశీలించిన మాజీ మంత్రి ప్రతాపరెడ్డి, ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : మిచౌంగ్ తుఫానుకు పంటలను నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, జిల్లా తెదేపా నాయకులు అడకా స్వాములు, మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కనిగిరి మండలంలోని పొనుగోడు, బొమ్మిరెడ్డిపల్లి గ్రామాల్లో తుఫాన్ కు దెబ్బతిన్న వరి, మినుము, మిర్చి, పొగాకు పంటలను పరిశీలించారు. తెదేపా రైతు సంఘం నాయకులు ఇంద్రభూపాల్ రెడ్డి, ఓబుల్ రెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

బాలినేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దద్దాల

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మాజీ మంత్రి ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి వారి దంపతులు శశిదేవికి ముందస్తుగా జన్మదిన వేడుకల సందర్భంగా సోమవారం పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వై.యం.ప్రసాద్ రెడ్డి (బన్నీ) వారి దంపతులు సరిత, హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ మరియు దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దద్దాల నారాయణ, వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి మండల జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డిలు తదితర వైసీపీ నాయకులు పాల్గొని ముందుగా బాలినేని శ్రీనివాసులు రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు.

వైసీపీలో కీలక నిర్ణయం

- కొండేపీకి ఆదిమూలపు సురేష్
- సంతనూతలపాడుకు మేరుగు నాగార్జున ఇన్‌ఛార్జ్‌గా నియామకం
- కొండేపీ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న అశోక్ బాబును వేమూరు నియోజకవర్గానికి ఇన్‌ఛార్జ్‌గా మార్పు
- జిల్లా వ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో చర్చ
- మిగిలిన వైసీపీ ఎమ్మెల్యేలు టెన్షన్

కొండేపీ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్‌గా ఆదిమూలపు సురేష్

సంతనూతలపాడు నియోజకవర్గం ఇన్‌ఛార్జ్‌గా మేరుగు నాగార్జున

బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా వరికూటి అశోక్ బాబు

విశాలాంధ్ర బ్యూరో ప్రకాశం : ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 11 మంది నియోజకవర్గాల ఇన్చార్జులను మారుస్తూ వైసిపి కీలక నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా ప్రకాశం జిల్లాలో ఎర్రగొండపాలెం నియోజకవర్గం ఎమ్మెల్యేగా, ప్రస్తుతం మంత్రిగా పనిచేస్తున్న ఆదిమూలపు సురేష్ ను కొండేపి నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రకటించారు. అదేవిధంగా కొండేపి నియోజకవర్గం ఇన్చార్జిగా ఇప్పటివరకు వ్యవహరించిన వరికూటి అశోక్ బాబును బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రకటించారు. దీంతోపాటు సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేస్తున్న టి .జె. ఆర్ సుధాకర్ బాబును పక్కన పెట్టి బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్న ప్రస్తుత మంత్రి మెరుగు నాగార్జునను సంతనూతలపాటి నియోజకవర్గం ఇంచార్జిగా ప్రకటించారు. సోమవారం సాయంత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు. ముందుగా జిల్లాలో పలు నియోజకవర్గాల్లో ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేలను నియోజకవర్గ ఇన్చార్జులను మార్చి కొత్తవారికి ఆ పార్టీ అవకాశం కల్పిస్తారు అని ప్రచారం జరుగుతుంది . ఈ నేపథ్యంలోనే సోమవారం సాయంత్రం 11 నియోజకవర్గాలకు ఇన్చార్జిలను ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయంగా మారింది .ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అద్దంకి నియోజకవర్గం నుండి గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అద్దంకి నియోజకవర్గ ఇంచార్జి బాచిన కృష్ణ చైతన్యను పక్కన పెట్టి అద్దంకి నియోజకవర్గం నూతన ఇంచార్జిగా పాణ్యం హనీమిరెడ్డి నియమిస్తూ అపార్టీ కీలక నిర్ణయం తీసుకుంది .దీంతో జిల్లాలోని వైసీపీలో అనూహ్యమైన మార్పు చోటు చేసుకోవడంతో భవిష్యత్తులో మరి కొంతమందికి స్థాన చలనం ఉండే అవకాశం ఉన్నట్లు కూడా చర్చ జరుగుతుంది. ఒకసారిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేగా పని చేస్తున్న వారిని కాదని కొత్తవారికి అవకాశం ఇవ్వటం, పక్క నియోజకవర్గాలకు మార్చటం పై జిల్లా వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ నిర్ణయం తీసుకుంటుందని పార్టీ నిర్ణయానికి ఎవరైనా కట్టుబడి ఉండాల్సిందేనని ఆ పార్టీ ఇంచార్జ్ సజ్జల రామ కృష్ణారెడ్డి ప్రకటించారు. మొదటి విడతలు రాష్ట్రంగా ప్రకటించిన 11 మందిలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నలుగురికి స్థాన చలనం కలిగించటంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రకాశం జిల్లాలో పరిణా మాలపై చర్చించుకుంటున్నారు. భవిష్యత్తులో మరి కొంత మంది వైసీపీ చెందిన ఎమ్మెల్యేలు కూడా స్థానాచలనం ఉంటుం దన్న చర్చి కూడా జరుగుతుంది. దీంతో ఆయన నియోజక వర్గంలో వైసీపీఐ ఎమ్మెల్యేలకు ఇన్‌ఛార్జీలకు టెన్షన్ మొదలైంది.

నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తా మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని తెలుగు దేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి జరగాలంటే తెదేపాకు ఓటేసి గెలిపించాలని కోరారు. సైకో జగన్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల భవిష్యత్తును అంధకారంలో నెట్టిందని, రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి లేదని.. రానున్న ఎన్నికల్లో సైకో ప్రభుత్వానికి బుద్ధి చెప్పి తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే కనిగిరి ప్రజల భవిష్యత్తుకు తనది గ్యారెంటీ అని అన్నారు. సోమవారం కనిగిరి పట్టణంలో బాధులవారి వీధిలో మన ఊరు.. మన ఉగ్ర, బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను వివరిస్తూ.. ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. కనిగిరి నియోజకవర్గ ప్రజలు నిండు మనసుతో తనను ఆశీర్వదించాలని కోరారు. గుడిపాటి ఖాదర్, కోట సురేష్ బాబు, మాజీ కౌన్సిలర్ షేక్ జిలాని, బుల్ల బాల బాబు, షేక్ జంషీర్, అచల రవి, అహ్మద్, షేక్ రిజ్వాన్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-పీసీపల్లి : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ జెషన్య అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జషన్య స్థానిక ఎస్సై జి కోటయ్య ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి కన్వీనర్ బొర్రా రెడ్డి ఓకే రెడ్డి మోహన్ రెడ్డి స్పోర్ట్స్ కిట్లను పంచాయతీ కార్యదర్శులకు పంపిణీ చేశారు. ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి ఎస్సై జి కోటయ్య పంచాయతీ కార్యదర్శులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

కోటప్పకొండను దర్శించుకున్న ఎంపీపీ దంపతులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కార్తీక మాసం సందర్భంగా సోమవారం కోటప్పకొండలో వెలసి ఉన్న కోటయ్య స్వామిని ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గ పరిధిలోని ఉన్న హనుమంతునిపాడు మండల ఎంపీపీ గాయం సావిత్రి,వారి దంపతులు ఒంగోలు పట్టణం ఏడీఈ గాయం వినయ్ కుమార్ రెడ్డి పాల్గొని కోటయ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

మిర్చి పంటకు నష్టపరిహారం ఇవ్వాలి

- కలెక్టర్‌కు ఈదుమూడి కౌలు రైతుల వినతి

విశాలాంధ్ర-ఒంగోలు : మిచాంగు తుఫాన్ కారణంగా నష్టపోయిన మిర్చి రైతులకు ఆదుకోవాలని నాగులపాడు మండలం ఈదుమూడి గ్రామానికి చెందిన కౌలు రైతులు కొమ్మూరి రవి, చీలి కోటేశ్వరరావు కలెక్టర్ ను కోరారు. స్పందన కార్యక్రమంలో కలెక్టర్ అర్జీ ఇచ్చారు. ఈదుమూడి గ్రామానికి చెందిన 15 మంది దళిత కౌలు రైతులు ఇది ముడి గ్రామంలో పాటు ముప్పాళ్ళ, చినగంజాం గ్రామాల పరిధిలోని 30 ఎకరా లలో మిర్చిని సాగు చేశామన్నారు. మరో నెలలో పంట చేతికి వస్తాదనంగా తుఫాన్‌తో పూర్తిగా నష్టపోయామ న్నారు. అధికారులు వెంటనే స్పందించి పారదర్శకంగా నష్టపోయిన రైతులను నమోదు చేసి, నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.

ఈ క్రాఫ్ నమోదుతో రైతులకు మేలు

మండల వ్యవసాయ అధికారి జి వెంకటస్వామి

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలో రబి సీజన్ 2023 సంవత్సర కాలంలో రైతు సోదరులు 2300 ఎకరాలలో మినుము 450 ఎకరాలలో వరి 220 ఎకరాలలో మిరప 250 ఎకరాలలో సెనగ 109 ఎకరాలలో కంది 80 ఎకరాలలో బొబ్బర 245 ఎకరాలలో పొగాకు 120 ఎకరాలలో ఉలవ పంటలు సాగు చేసి ఉన్నారని అన్ని రకాల పంటలకు ఈ క్రాఫ్ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి వెంకటస్వామి తెలిపారు. రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని శాస్త్రవేత్తలు సూచించిన విధంగా పంటల సాగులో జాగ్రత్త వహించాలని రైతు సోదరులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకటస్వామితో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంతగాని వెంకటేశ్వర్లు సన్మానం

విశాలాంధ్ర-సింగరాయకొండ : సౌత్రన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మైన్స్ అండ్ ఇండస్ట్రియల్ సేఫ్టీ- ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నెల్లూరు వారు సోమవారం సింగరాయకొండ మండలం శానంపూడి గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు న్యాయ సేవా సహాయకులైన పంతగాని వెంకటేశ్వర్లుని రెడ్ క్రాస్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆఫీసర్ రవి చేతుల మీదగా సన్మానించారు. ఈ శిక్షణలో నేర్చుకున్నప్పుడు అంశాల ద్వారా ఆపదలో ఉన్న వ్యక్తి ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయవచ్చు లేదా కనీసం తన కుటుంబ సభ్యులనైనా కాపాడుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు.త

జాతీయ రైతు నాయకుల పై కక్ష సాధింపు చర్యలను ఆపాలి

- కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన రాతపూర్వక హామీలను అమలు చేయాలి
- కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాజ్యసభలో ప్రకటించిన హామీలను నిలబెట్టుకోవాలి
- సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు
- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు : జాతీయ రైతు నాయకులకు కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా, వారిపై నిర్బంధం విధించటం నమ్మకద్రోహం అని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో జాతీయ రైతు నాయకుల పై నిర్బంధాన్ని ఆపాలని కోరుతూ కలెక్టర్ స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చుండూరి రంగారావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం అనేకమంది సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ నాయకులపై అన్యాయంగా, ఉద్దేశపూర్వకంగా, నేర పూరిత కేసుల్లో ఇరికిస్తు, అవమానానికి, ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. 13 నెలలపాటు ఢిల్లీ సరిహద్దులలో ఉద్యమించి మూడు నల్ల వ్యవసాయ చట్టాల రద్దుకు పోరాడిన రైతు సంఘాల నాయకులు పై ఢిల్లీ పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థలు ప్రవర్తిస్తున్న తీరు కక్ష సాధింపు చర్యలుగా ఉంటున్నాయన్నారు. కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సంజయ్ అగర్వాల్ 9 డిసెంబర్ 2021న కేంద్ర ప్రభుత్వం తరఫున రాతపూర్వకంగా ఒక ఉత్తరం ద్వారా ఇచ్చిన హామీలను నమ్మి ఉద్యమాన్ని రైతు సంఘాలు విరమించాయన్నారు. ఆ ఉత్తరంలో ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా రాష్ట్ర ప్రభుత్వాలు రైతు ఉద్యమం సందర్భంగా రైతులపై పెట్టిన పోలీసో కేసులను ఉపసంహరించుకోవడానికి అంగీకరించాయని రూఢీగా చెప్పారన్నారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం రైతు నాయకుల పై ఉన్న కేసులను ఎత్తివేయాలని, రాతపూర్వకంగా రైతు సంఘా లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతు నాయకులపై నిర్బంధాలను తొలగించాలని కోరారు. ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ నాగరాజు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి, ఏ ఐ కే కే ఎస్ జిల్లా కార్య దర్శి బి సుబ్బారావు,, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ లలిత కుమారి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు ఎల్ ఆంజనేయులు, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావాలి సుధాకర్ రావు, ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి ఆర్ మోహన్, తెలుగు రైతు నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కారించాలి

27 నుంచి సమ్మెబాట

విశాలాంధ్ర-కనిగిరి : మున్సిపల్ కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు నాలుగేళ్లుగా నిరీక్షిస్తున్నారని సహనాన్ని కోల్పోతున్నారని తక్షణమే చర్యలు తీసుకోకుంటే ఈ నెల 27వ తేదీ నుంచి సమ్మెబాట పట్టడం అనివార్యం అవుతుందని జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు సయ్యద్ యాసిన్ హెచ్చరించారు. సోమవారం కనిగిరి మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఓపెన్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తానని నాలుగేళ్ల కిందట సీఎం జగన్ ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ కార్మికులు, డ్రైవర్లకు 11వ పీఆర్సీ ప్రకారం రూ.20 వేల కనీస వేతనం కరువు భత్యం ఇవ్వాలన్నారు. విధులు నిర్వహణలో ప్రాణాలు కోల్పో యి డ్రైనేజ్ కుటుంబాలకు 30 లక్షల పరిహారం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాలు నేటికీ అమలు కాలేదని గుర్తు చేశారు. కనిగిరి నియోజకవర్గం గుజ్జుల బాల్‌రెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో మరణించిన కార్మికులకు రూ.15 లక్షల పరిహారం ఇవ్వాలన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని కోరారు. పండుగ జాతీయ సెలవు దినాలు అమలు చేసి మున్సిపల్ కార్మికులకు పని ఒత్తిడి తగ్గించాలని ఇళ్లస్థలాలు ఇచ్చి కార్మికులకు కాలనీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ పార్టీ తరఫున కనిగిరి మండల కార్యదర్శి జీ.పీ.రామారావు ఈ నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపి కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. కనిగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏ కోటయ్య, సిహెచ్ అశోక్, నాసర్, కిరణ్, మస్తాన్, పవన్, మధు, ఐజాక్, సామేలు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-వెలిగండ్ల : గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం తెల్లారు జామున 5 గంటల సమయంలో మరపగుంట్ల సమీపంలో వెలిగండ్ల మండలం నర్సమాంబ పురం గ్రామానికి చెందిన ఉండేలా నారాయణరెడ్డి (57) తన స్వగ్రామం నరసమాంబ పురం నుండి ట్రాక్టర్లో ఇంటి సామాన్ల కొరకు మొద్దులు వేసుకొని సీఎస్‌పురం కోత మిల్లుకు తీసుకెళుతుండగా మొగళ్ళూరు మరుపగుంట్ల మధ్యలో ట్రాక్టర్ హెడ్లైట్ ఆగిపోగా రిపైర్ కోసం కిందుకు దిగి ఫీజు వేసుకుంటుండగా వెనుక నుండి గుర్తు తెలియని వాహనం డాక్టర్ను ఢీకొనటంతో ఆ ట్రాక్టరు అతనిపై నుండి వెళ్లిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

కిక్కిరిసిన శివాలయాలు

విశాలాంధ్ర-పామూరు : కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో భక్తులతో శివాలయాలు కిక్కిరి శాయి. మోపాడు పంచాయతీ గొంది మల్లేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. దేవరపు మాల్యాద్రి చౌదరి దంపతులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. దనేంకుల రవి, దేవరపు కొండలు, పచ్చ చిన్న పేరయ్య, పచ్చ పెద్ద పేరయ్య, మోరుబోయిన నరసింహారావు, చప్పిడి చిన్న మాలకొండయ్య, కవులూరి ఖాజా మస్తాన్, మన్నే ధరెంద్ర, మల్లె రాహుల్ యాదవ్, గోనుగుంట ప్రభాకర్, యర్రాసింగు రాయుడు, దారపనేని మాల్యాద్రి పాల్గొన్నారు.

గ్రామ కంఠం ఆక్రమంపై ఎంపీడీవోకు ఫిర్యాదు



విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని కంకణపాడు గ్రామంలో సర్వేనెంబర్ 337 /2లో0.04 సెంట్లు గ్రామకంఠ స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని రాత్రికి రాత్రే రేకుల షెడ్డు ఏసి స్వాధీన పరుచు కునేందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామ వాస్తవ్యులు వెలిగండ్ల ఎంపీ డీవో తాతపూడి సుకుమార్‌కి సోమవారం ఫిర్యాదు చేశారు. ఆ గ్రామ స్తులు సిహెచ్ లక్ష్మారెడ్డి, చిన్న సిద్దయ్య మరి కొంత మందితో కలిసి మాట్లాడుతూ లక్షల రూ. విలువైన స్థలాన్ని ఆక్రమించు కోవడం అన్యాయమని అధికారులు చొరవ చూపి ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతానికి గురికాకుండా కాపాడాలని కోరారు.

ఎయిడెడ్ పాఠశాలలకు శానిటేషన్ మెటీరియల్ విడుదల చేయాలి

-ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలో ఎయిడెడ్ పాఠశాలలకు శానిటేషన్ మెటీరియల్ వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా నాయకులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా ఎయిడెడ్ పాఠశాలల్లో కూడా పేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ప్రతి విద్యార్థి నుంచి అమ్మఒడి ద్వారా రూ.1000 విద్యాశాఖ అధికారులు ఒక్కో విద్యార్థి నుంచి కటింగ్ చేయుచున్నారు, కనుక రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ అధికారులు వెంటనే స్పందించి రాష్ట్రంలో ప్రస్తుతం పనిచేయుచున్న 595 ఎయిడెడ్ పాఠశాలలకు శానిటేషన్ మెటీరియల్ విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు కే వెంకట్రావు ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

రైతు భరోసా కేంద్రం తనిఖీ



విశాలాంధ్ర-పెద్దదోర్నాల : రబీ కాలంలో సాగు చేసిన పంటలను సోమవారం మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్, కటాకనిపల్లి రైతు భరోసా కేంద్రం తనిఖీ చేసి, రబీ 2023 కాలంలో సాగు చేసిన పంటలను క్షేత్ర సందర్శన చేసి రైతులకు సలహాలు, సూచనలు చేసారు. అలాగే రబీ లో సాగుచేసిన పంటలను ఈ పంట నమోదు చేస్తున్నట్లు రైతులకు తెలియజేయడము జరిగింది. మండలంలోని రైతులందరు తప్పనిసరిగా మీరు సాగు చేసిన పంటలను గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద వెళ్లి పంటలను నమోదు చేపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్, రైతులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర పై ప్రత్యేక శ్రద్ధ



విశాలాంధ్ర-వెలిగండ్ల : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్వహించాలని ఎంపీడీవో తాతపూడి సుకుమార్ కోరారు. సోమవారం మండలంలోని సచివాలయాల పరిధిలో ఈ నెల 15 నుండి జరగనున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై మండల పరిషత్ కార్యాల యంలో మండల విద్యశాఖ అధికారులతో జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, విద్యాశాఖ అధికారి రామిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర సాహిత్య సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-పామూరు : విశాలాంధ్ర సాహిత్య సేవలు అభినం దనీయమని స్థానిక పంచా యతీ కార్యదర్శి వి. బ్రహ్మ నందరెడ్డి అన్నారు. విశాలాంధ్ర బుక్ హౌస్ ఆధ్వర్యంలో మొబైల్ వ్యాన్‌లో పుస్తక ప్రదర్శనను పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి సోమ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి పుస్తకాలను ప్రజలకు చేరువసేసే కార్యక్రమాన్ని ఎన్నో సంవత్సరాలుగా విశాలాంధ్ర సాగిస్తుందని, చరిత్రతోపాటు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న మార్పులపై అవగాహన పెంచుకునేందుకు పుస్తక పఠనం దోహదమవుతుందన్నారు. నేడు విద్యార్థులు సామాజిక మాధ్య మాలకు ఆకర్షితులై పుస్తక పఠనాన్ని విస్మరిస్తున్నారన్నారు. సీపీఐ మండల కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలకు తెలుగు సాహిత్యాన్ని, తెలుగు భాషను చేరువ చేయడంలో విశాలాంధ్ర కీలక పాత్ర పోషిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్ డి మౌలాలి నియోజకవర్గ సహాయ కార్యదర్శి సుబ్బారావు సిపిఐ నాయకులు సూరిబాబు, రమణారెడ్డి, మహేష్ ప్రసాద్, సత్తార్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాలధారణ స్వాములకు అన్నదానం

విశాలాంధ్ర-పామూరు : హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో కార్తీక మాసం చివరి సోమవారం పట్టణ రెండోవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మాలదారులకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం శ్రీ వల్లి సమేత భుజంగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం వితరణ చేశారు. అనంతరం దేవస్థాన చైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి సుబ్బయ్య, కమిటీ సభ్యులు కంబాల రోశయ్యల చేతుల మీదుగా స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించి ఆకుపాటి దంపతులను ఘనంగా సన్మానించారు. ఆకుపాటి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా కార్తీక మాసంలో దేవాలయల్లో అన్నదానం, శివాలయంలో ప్రసా దాలు వితరణ చేయడం స్వామి దీవెనలతో సాగిస్తామన్నారు. స్వామి చల్లని దీవెనలతో ప్రజలంతా ఆనందకర జీవనం గడిపేలా భగవంతుని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆకుపాటి రమణయ్య, పోతురాజు వెంకటరత్నం, షేక్ చాంద్ బాషా, షేక్ ఖాదర్ బాషా, పాలపర్తి వెంకటేశ్వర్లు, కొండిశెట్టి రమణయ్య, పాబోలు తరుణ్, గాడి మహేంద్ర, పాల్గొన్నారు.

గుండ్లకమ్మ ద్వంసానికి పాలకులు భాధ్యత వహించాలి

- వీరభద్రాచారి సూటి ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : బృహత్తర ఆశయంతో నిర్మించిన గుండ్లకమ్మ జలాశయం గత దశాబ్దంగా రైతులకు నిరుపయోగంగా, గత ఏడాదిగా గేటు మరమ్మత్తులు జరగని కారణంగా జలాశయం నీరు సముద్రం పాలవుతున్న తీరుకు పాలకులు, అధికారులు భాధ్యత వహించాలని పర్యావరణ పరిరక్షణ సంస్థ చైర్మన్ జి. వీర భద్రాచారి విమర్శించారు. సోమవారం సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాల్వలు నిర్మించ కుండా, పంటకాల మానం ప్రకారం రబీ, ఖరీఫ్‌లకు నీరు విడుదల చేయకుండా రైతులను మోసం చేస్తున్న తీరు దుర్మార్గమన్నారు. ఏడాది క్రితం కొట్టుకుపోయిన గేటు పెట్టకమునుపే,మరో గేటు కొట్టుకుపోయిన తీరుకు నీటిపారుదల శాఖ మంత్రి సిగ్గు పడకుండా గత పాలకుల అవినీతి కారణంగా గేట్లు పోయాయనడం సిగ్గులేని, భాధ్యతా రహిత చర్యగా భావించాలని అన్నారు.మంత్రి మాటల్లోవైఎస్ రాజశేఖరరెడ్డి కాలంలో నిర్మించిన గేట్లు నాసిరకమైనవిగా భావించాలా?అని వీరభద్రాచారి ప్రశ్నించారు. నిరంతర నిఘా,పర్యవేక్షణలో ఉండవలసిన జలాశయం ఈ స్థితికి కారణమైన వారిపై ఇప్పటివరకు విచారణ మరియు చర్యలు లేకపోవడం కారణంగానే మరో గేటు కొట్టుకుపోయిందన్నారు. దశాబ్దం క్రితం ఆరు వందల కోట్లతో ప్రాజెక్ట్ నిర్మిస్తే,ఏడాదిగా గేటు మరమ్మత్తులకు ఆరు కోట్లు కేటాయించలేని ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సభ్యులు బ్రాహ్మణ పల్లి లోకనాథం, వి.ఉద యకుమార్, ప్రభు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నస్వామిని దర్శించుకున్న జడ్పీటీసీ దద్దాల

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కార్తీకమాసం సందర్భంగా ఆదివారం శ్రీశైలం మల్లన్న స్వామి వారిని మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులురెడ్డి వారి దంపతులు శశిదేవి, పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వై.యం ప్రసాద్‌రెడ్డి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారితో పాటు సరిత, దేవస్థానం కమిటీ సభ్యురాలు డాక్టర్ చప్పల్లి కనకదుర్గ, హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దద్దాల నారాయణ, వెలిగండ్ల మండల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి మండల జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఒంగోలు మేయర్ గంగాడ సుజాతలు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

దెబ్బతిన్న పంట నష్టాలను చంద్రబాబుకు నివేదిస్తాం

విశాలాంధ్ర-కొనకనమిట్ల: మార్కాపురం నియోజకవర్గంలోనీ కొన్ని ప్రాంతాల్లో మిచౌంగ్ తుఫాన్ ప్రభావం వలన దెబ్బతిన్న పంటలు రైతుల వివరాలను తెలుసుకొని టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి నివేదిస్తామని హిందూపురం టిడిపి మాజీ పార్లమెంట్ సభ్యులు నిమ్మల కిష్టప్ప అన్నారు. సోమవారం మండలంలోని పెదారికట్ల సిద్దవరం గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించి అనంతరం సిద్దవరం గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు తుఫాను వలన మిర్చి చనగ వరి పొగాకు పంటలు దెబ్బతిని రైతులు అనేక రకాలుగా నష్టపోయారన్నారు ప్రకృతి విపత్తుల వలన దెబ్బతిన్న పంటలను అధికారులు పాలకులు పరిశీలించి నష్టాలను అంచనా వేసి కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసినట్లయితే వారు నష్టపరిహారం అందజేస్తారని అటువంటిది ఇప్పటికీ ఎమ్మెల్యేలు గానీ మంత్రులు గాని అధికారులు గానీ నష్టపోయిన పంటలను పరిశీలించకపోవడం ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు రాష్ట్రంలో 60 లక్షల హెక్టార్లకు పైగా పంటలు దెబ్బతిని 30 కోట్లు పైగా రైతుల నష్టపోయారన్నారు. మార్కాపురం టిడిపి ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి నియోజకవర్గ పరిశీలకులు రాజా నాయుడు టిడిపి అధ్యక్షుడు బాబురావు మాజీ ఏఎంసి చైర్మన్ చప్పిడి నాయకులు సుకుదేవ్ కాశిరెడ్డి జవ్వాజి భాషపతి నాయుడు భీమాంజనేయరెడ్డి బొంతయ్య పొదిలి టిడిపి నాయకుడు గునుపూడి భాస్కర్ రోశయ్య దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జెడ్‌పిలో కారుణ్యనియామకం

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యము పరిధిలో పనిచేయుచూ మరణించిన సిబ్బంది కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకము ద్వారా ఉపాధి కల్పించుచూ ఈ దిగువ తెలిపిన విధముగా వివిధ స్థానములనందు నియామకము చేయుచూ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఉత్తర్వులు అందజేశారు. ఈ నియామకాలలో వంకాయలపాటి హిమబిందును టైపిస్టుగా చినగంజాం మండల ప్రజాపరిషత్‌కు, పాతకోట వెంకట శేషసాయి కృష్ణ ఆఫీస్ సబార్డినేట్‌గా గుడ్లూరు మండల పరిషత్‌కు, గుంజి వెంకట మణికంఠ యశ్వంత్ ఆఫీస్ సబార్డినేట్‌గా మాచవరం జిల్లా ఉన్నత పాఠశాలకు, మలపాక ప్రమీల ఆఫీస్ సబార్డినపేట్‌గా బి పేట జిల్లా పరిషత్ పాఠశాలకు, పారా వందన ఆఫీస్ సబార్డినేట్‌గా టంగుటూరు మండల పరిషత్‌కు, బల్లాని వెంకట అక్షయ్ ఆఫీస్ సబార్డినేట్‌గా తాళ్లూరు మండల పరిషత్‌కు నియామక పత్రాలను అందజేశారు. ముఖ్య కార్య నిర్వహణాధికారి బి. జాలి రెడ్డి, ఉప ముఖ్య కార్య నిర్వహణాధికారి సి.హనుమంత రావు, పరిపాలనా దికారి వాకా శ్రీనివాస రెడ్డి, సంబంధిత గుమస్తా కిషోర్ బాబు పాల్గొన్నారు.

27న మున్సిపల్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

అందె నాసరయ్య పిలుపు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : ఈ నెల 27వ తేదీ నుండి జరగబోయే మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ నాయకులు అందె నాసరయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేస్తానని వాగ్దానం చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికీ నాలుగున్నర సంవత్సరాలైనా చేసిన వాగ్దానం నెరవేర్చలేదన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి షేక్ ఖాసిం, మున్సిపల్ కార్మికుల యూనియన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కార్మికులు హరిబాబు, రామయ్య, ఏఎస్ రత్నం, వెంకటయ్య, కోటమ్మ పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండల అభివృద్ధి కార్యాలయంలో సోమవారం ఆడుదాం ఆంధ్ర కిట్లను ఎంపీపీ కామూరి అమూల్య, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి పంపిణీ చేశారు. అతి త్వరలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను అందించేందుకు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఎంపీడీవో నరసయ్యతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- ఈనెల 14న కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి
- వామపక్ష పార్టీల నాయకుల పిలుపు

ఒంగోలు ఫోటో:21: మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వామపక్ష పార్టీల నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలో కరువు, తుఫాన్‌తో వరద బారిన పడి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 14వ తేదీన వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మీడియా సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి డివిఎస్ స్వామి మాట్లాడుతూ జిల్లాలో కరువుతో పాటు, తుఫాను కారణంగా రైతులు, ప్రజలు తీవ్రంగా నష్టపోయి అల్లాడుతున్నారన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టుకు ఇటీవల వచ్చిన తుఫాన్ కారణంగా రెండు గేట్లు కొట్టుకుపోయిన ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదన్నారు. ప్రాజెక్టులో వరద కారణంగా చేరిన నీరు సముద్రం పాలవుతుందన్నారు. అంతేకాకుండా ఒంగోలు అద్దంకి పట్టణాలకు తాగునీటి ఎద్దడి ఏర్పడుతుందన్నారు. ఈపాటికే ప్రాజెక్టులు రెండు టీఎంసీల నీటి స్థానంలో డెడ్ స్టోరేజ్‌కి నీరు చేరింది అన్నారు. గుండ్లకమ్మ రెండు గేట్లు కొట్టుకుపోయిన కారణంగా తాగునీటి అవసరాలతో పాటు సాగునీటి అవసరాలను కూడా తీవ్రంగా ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. రెండు సంవత్సరాలుగా గేట్లు కొట్టుకుపోయిన ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఆరుసార్లు పిలిచిన ఒక కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడం కాంట్రాక్టర్లకు ప్రభుత్వంపై నమ్మకం లేకపోవడమేనన్నారు. చివరకు అధికారులు కూడా ఆ పనులను చేపట్టేందుకు సుముకత చూపటం లేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై చిత్తశుద్ధి లేని కారణంగానే ఈ పరిస్థితులు నెలకొన్నాయి అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించి వెంటనే గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలో 31 పైగా మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలన్నారు. రైతులకు పశు గ్రాసం, వ్యవసాయానికి అవసరమైన ఎరువులు పురుగు మందులు విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా వ్యవసా యానికి అవసరమైన పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచాలన్నారు. ఉపాధి హామీ కూలి రోజుకు రూ. 600 చేయాలని డిమాండ్ చేశారు. మిచాంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన పొగాకు, మిర్చి, వరి, పత్తి, శనగ రైతులను పొరదర్శకంగా గుర్తించి నష్టపరిహారం యుద్ధ ప్రాతిపదికన వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ న్యూ డెమోక్రసీ నాయకులు ఆర్ మోహన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, వడ్డే హనుమారెడ్డి, ఎం ఎస్ సాయి, లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

వరిపంటలో తెగుళ్లను నివారిస్తేనే అధిక దిగుబడులు

వ్యవసాయ అధికారి జి వెంకటస్వామి

విశాలాంధ్ర-పీసీపల్లి : వరి పంటలలో తెగుళ్ళను నివారిస్తేనే అధిక దిగు బడులు సాధించవచ్చని మండల వ్యవ సాయ అధికారి జి వెంకటస్వామి అన్నారు. మండలంలోని 450 ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారని అన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రైతులకు పలు సూచనలు సలహాలు అందజేస్తూ ప్రస్తుతం ఎన్ఎల్ఆర్ 33892, బిపిటి 52 04 వంటి రకాలను ఖరీఫ్ పంట కాలంలో రైతులు సాగు చేస్తున్నారని ప్రస్తు తం వరిపైరు నాటు పిలకదిశలో ఉన్నదని పిలకదిశలో ఉన్న వరి పైరుకు ఆకుముడత పురుగు రెల్లరాల్చు పురుగు ఆశించి ఉన్నాయ న్నారు వీటి ఉధృతి ప్రస్తుతం తక్కువగా ఉన్నదని ఆకు ముడత పురుగు ఆశించిన వరి పైరులో ఆకులు ముడతలుగా ఉండి దానిలో పత్రహరితాన్ని పురుగులు పీల్చి వేయడం వలన ఆకుల తెల్లగా మారుతాయన్నారు.

సిలిండర్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-మార్కాపురం : 5 కేజీల సిలిండర్ గురించి అవగాహన కల్పించే కార్యక్రమం సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగింది. 300 మంది విద్యార్థులకు గ్యాస్ వినియోగం గురించి రెగ్యులేటర్ వినియోగించే పద్ధతుల గురించి పలు జాగ్రత్తలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఐదు కేజీల సిలిండర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కేవలం రూ.500లు చెల్లించి నిండు సిలిండర్‌తో పాటు రెగ్యులేటర్ కూడా తీసుకెళ్ళవచ్చని ఐఒసి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ పి ఎల్ పి యాదవ్ తెలిపారు. ఈ ఐదు కేజీల సిలిండర్ ను పొందడానికి ఏదో ఒక గుర్తింపు కార్డు చూపించాలని అన్నారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారందరికీ కూడా ఈ సిలెండర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి - జేసీ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : స్పందనలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన హాలులో "స్పందన", "డయల్ యువర్ కలెక్టర్" కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో సుమారు 260 అర్జీలు వచ్చాయన్నారు. పిటిషన్లు రీఓపెన్ కాకుండా చూడాలని ఆయన చెప్పారు. స్పందనలో వచ్చిన అర్జీలను నిర్దిష్ట వ్యవధిలోగా కచ్చితంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. అర్జీలను పరిష్కరించడంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. ఒకే సమస్యపై కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పుకోవద్దని అధికారులను ఆయన ఆదేశించారు. పరిష్కరించలేని అర్జీలను వారికి అర్థమయ్యేలా వివరించాల న్నారు. అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్ర మంలో జాయింట్ కలెక్టర్ ప్రజలు ఫోన్లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. వీటిపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. పెద్దారవీడు మండలం, తోకపల్లి గ్రామం నుంచి కె. వెంకటేశ్వర్లు ఫోన్ చేశారు. తమ భూమిని ఆన్లైన్లో ఎక్కించాలని జాయింట్ కలెక్టర్‌ను కోరారు. ఈ సమస్యపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ, వెంటనే సమస్యను పరిష్కరించాలని పొదిలి మండల తహశీల్దార్ను ఆదేశించారు. అర్ధవీడు మండలం పాపినేనిపల్లి గ్రామం నుంచి బి.లింగన్న ఫోన్ చేశారు. తమ పొలంలోకి వెళ్లడానికి దారి లేదని, దారిని ఇప్పించాలని జాయింట్ కలెక్టర్ను కోరారు. ఈ సమస్యపై స్పందిస్తూ, ఈ విషయాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించాలని అర్ధవీడు మండల తహశీల్దార్ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఆర్. శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఉమాదేవి, లోకేశ్వర రావు, వరకుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



విశాలాంధ్ర-పీసీపల్లి : కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా మండలంలో శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. ఆలయాల్లో శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. హరహర మహాదేవ శంభోశంకర అంటూ శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. ఆయా సామాజిక వర్గాలకు చెందిన అన్నదాన సత్ర కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు. మహిళలు తెల్లవారుజాము నుండే కార్తీక దీపాలు వెలిగించి స్వామివారిని దర్శించుకున్నారు. వేకువజాము నుండే కడలిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. సైకత శివలింగాలకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఆలయ పూజారి గట్టుపల్లి రామకృష్ణ శర్మ ఆధ్వ ర్యంలో తెల్లవారుజాము నుండే స్వామివారికి ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు, నిర్వహించారు. పెదఅలవలపాడులో ఉమా సోమేశ్వర స్వామి దేవస్థానంలో అర్చకులు మారెళ్ళ రామకృష్ణ ఆధ్వర్యంలో, పెదఇర్లపాడు దుర్గా సోమేశ్వరస్వామి దేవస్థానంలో అర్చకులు పలుకూరు సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రభుత్వ అనుమతుల్లేని బయో ఉత్పత్తులు అమ్మరాదు

విశాలాంధ్ర-దొనకొండ: ప్రభుత్వ అనుమతుల్లేని బయో ఉత్పత్తులను అమ్మరాదని మండల వ్యవసాయాధికారి ఎస్.లక్ష్మీనారాయణ తెలిపారు. మండలంలోని పలు ఎరువుల దుకాణాలను ఆయన సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మన గ్రోమోర్, యశ్వసిసీ ట్రేడర్స్, జువారీ ఫామ్ హబ్ లిమిటెడ్ దుకాణాలలో ఎరువుల బస్తాలను తూకం వేసి నికర బరువు 50 కేజీలు ఉందో లేదో చూశారు. బయో ఉత్పత్తులు అమ్మాలంటే ఖచ్చితంగా ఫార్మ్ జి2 లేదా ఫార్మ్ జి3 ఉండాలని, లేనిచో కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. కంపెనీ అనుమతి పత్రాలు లేని రూ.94,649 విలువ గల 363 కేజీల సూక్ష్మ పోషకాలు, రూ.2,93,252 విలువ గల 162 లీటర్ల బయో ఉత్పత్తుల అమ్మకాలను నిలిపి వేశారు. రైతులు అడిగిన పురుగు మందులు, ఎరువులు మాత్రమే ఇస్తూ తప్పక రశీదు అందజే యాలన్నారు. తూకం వేయటంలో తేడా ఉన్నట్లయితే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

బాదుడే బాదుడు... దంచుడే దంచుడు..!

విశాలాంధ్ర-పీసీపల్లి : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి బాదుడే బాదుడు... దంచుడే దంచుడు అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని పిసిపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య అన్నారు. ఒకవైపు నవరత్నాల పేరిట ఆర్భాటం చేస్తూనే మరోవైపు పన్నుల రూపంలో ఏడాదికి ఒక్కో కుటుంబం నుండి రూ లక్షకు పైగా గుంజుతున్నారని ఆరోపించారు. గడిచిన నాలుగున్నర ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆర్టీసీ విద్యుత్ చార్జీలు నిత్యవసర సరుకులు ధరలను పెంచి సామాన్యుల నడ్డి విరిసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు చెత్త పై కూడా పని వేసిన చెత్త ప్రభుత్వం అని మండిపడ్డారు పెరిగిన విద్యుత్ చార్జీలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఎస్సీ ఎస్టీల పేదలకు ఉచితంగా విద్యుత్ ఇచ్చామని గుర్తు చేశారు ప్రస్తుతం పూరి గుడిసెల్లో నివసించే వారికి సైతం వేలల్లో కరెంట్ బిల్లులు వస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు వైసీపీ ప్రభుత్వం ఇసుక పెట్రోల్ డీజిల్ ధరలను విపరీతంగా పెంచి ప్రజలపై మోయలేని భారం మోపిందన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తని ప్రతి నాయకుడుని పార్టీ గుర్తిస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు హామీ ఇచ్చారు.

"వై.ఎస్.ఆర్. లా నేస్తం" యువ న్యాయవాదులకు ఎంతో ఉపయోగకరం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : వృత్తిలో స్థిరపడటానికి ప్రభుత్వం అందజేస్తున్న " వై.ఎస్.ఆర్. లా నేస్తం" యువ న్యాయవాదులకు ఎంతో ఉపయోగకరమని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు అన్నారు. సోమవారం ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రకాశం భవనం నుంచి జాయింట్ కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం లబ్దిదారులకు ఆయన బ్యాంకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా లా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువ న్యాయవాదులు వృత్తిలో నిలదొక్కుకోవడానికి మూడేళ్లపాటు ప్రతి ఒక్కరికీ నెలకు రూ.5 వేల చొప్పున ఏడాదికి రూ.60 వేలను రెండు విడతలుగా నగదును వారి బ్యాంకు ఖాతాలలో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం 189 మందికి ఈ ఏడాది జూలై నుంచి డిసెంబరు వరకు ఒక్కొక్కరికి రూ.30 వేల చొప్పున మొత్తం రూ.56,70,000 లు ప్రభుత్వం విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ లబ్ధిదారులలో ఎస్సీలు 34 మంది, ఎస్టీలు 11, బీసీలు 64, ఓసీలు 80 మంది ఉన్నారన్నారు. ఈ పథకం ద్వారా ప్రకాశం జిల్లాలో ఇప్పటి వరకు 382 మందికి లబ్ధికలిగినట్లు ఆయన వివరించారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని మొదటి మూడు సంవత్సరాలలో వారు వృత్తిలో నిలదొక్కుకో వడానికి పడే కష్టాన్ని గుర్తించి దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ పథకాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని యువ లాయర్లు ఉపయోగించుకుని మంచి న్యాయవాదులుగా ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు :-

మాది ఒంగోలు. నేను తిరుపతి శ్రీ పద్మావతి మహిళా యూనివర్శిటీలో ఈ ఏడాది లా కోర్సు పూర్తి చేశాను. న్యాయవాద వృత్తిలో నిలదొక్కుకునేందుకు కనీసం మూడేళ్లయినా పడుతుంది. అప్పటి వరకు మా ఆర్థిక అవసరాలకోసం తల్లిదండ్రులపైనే ఆధారపడాల్సి ఉంటుంది. ఈ పరిస్థితిని గుర్తించి తల్లిదండ్రులకు భారం కాకుండా మాలాంటి వారికి ఉపయోగపడేలా ఈ పథకాన్ని ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు.

గుండ్లకమ్మ ప్రాజెక్ట్‌ను పట్టించుకోని వైసీపీ నేతలు

ప్రాజెక్టుపైనే నిరసన తెలిపిన ఈదా, శ్రీపతి

విశాలాంధ్ర-ఒంగోలు : గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటు ఊడిపోయి అనేక గేట్లు తుప్పు పట్టిపోతున్న పట్టించుకోకుండా అంతకంటే తుప్పు పట్టి పోయిన అధికార పార్టీ ఎమ్మెల్యేల బుర్రలు అనేక క్యూసెక్కుల నీళ్ల సముద్రపాలవుతు న్నందుకు నిరసనగా ప్రాజెక్టు పైన కూర్చొని నిరసన తెలిపిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఈద సుధాకర్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈద సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరంలో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిసి కూడా ప్రాజెక్టులో ఉన్న నీటిని కూడా కాపాడు కోలేని దద్దమ్మ మంత్రులు ఎమ్మెల్యేలు ఒకవైపు ముఖ్యమంత్రి బొట్టు బొట్టు ని ఒడిసి పట్టుకోవాలని సొల్లు కబుర్లు చెబుతున్నాడని ప్రాజెక్టు గేట్లు గత సంవత్సరం నుండి ఊడిపోతుంటే కనీసం పట్టించుకోలేని ముఖ్యమంత్రి మంత్రులు వలన ఆయకట్టులో రైతులు నష్టపోయారని ఒంగోలుకి తాగునీటి ఎద్దడి చలికాలంలోనే వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ మాట్లాడుతూ గేట్లు ప్రమాదంలో ఉన్నాయని తెలిసి కూడా తుప్పుబట్టి ఉన్నాయని తెలిసి కూడా జిల్లా మంత్రులు చోద్యం చూస్తున్నారని నిన్న ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని విలేకరులు ఈ విషయం అడిగితే తాను సంబంధిత మంత్రి దృష్టి కి తీసుకు వెళ్లాలని ఐదు కోట్ల రూపాయలు మరమ్మత్తులకు విడుదల అయ్యాయని కానీ గుత్తిందారులు ముందుకు రావటం లేదని మంత్రి ఎమ్మెల్యేకి తెలిపారని ఇలాంటి బాధ్యత లేని ప్రకటనలు ఇస్తూ ఆ పార్టీ గెలుస్తుంది. పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొట్లూరు కొండారెడ్డి,కాంగ్రెస్ నాయకులు జావిద్ అన్వర్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు దేవరపల్లి సుబ్బారెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే రసూల్,గాలి వెంకటరామిరెడ్డి, బొగ్గు రామిరెడ్డి,డీకే మస్తాన్, మోషే, లీగల్ సెల్ అధ్యక్షులు వెంకట్రావు, నజీరుద్దీన్, కాశయ్య, కొండయ్య, నేతి బాబురావు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్ర తీరప్రాంతంలో వాతావరణ ప్రభావాల తగ్గింపుపై మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు : భౌగోళిక పరిస్తితుల వలన ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో వచ్చే వడగాలులతో సంభవించే తీవ్ర వాతావరణ ప్రభావాల తగ్గింపునకు రాష్ట్రాల ఒప్పందంతో కేంద్రం రూపొందించిన పథకాలు మరియు వాటి నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ కు అందించిన ఆర్ధిక సహాయం గురించి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ప్రశ్నించారు. దీనికి కేంద్ర భూ శాస్త్ర శాఖ మంత్రి కిరణ్ రిజిజు సమాదానమిస్తూ ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల తీర ప్రాంతాలలో సంభవించే తీవ్ర సంఘటనల మరియు వడగాలుల వలన జరిగే ప్రాణ ఆస్థుల నష్ట నివారణకు, పర్యవేక్షణ మరియు ముందస్తు హెచ్చరికల విధానాలను మెరుగుపరచుటకు భారత వాతావరణ శాస్త్ర శాఖ పలు చర్యలు చేపట్టిందని తెలిపారు.

దళిత, గిరిజనులపై దారుణమైన కులదురంకార దాష్టీకాలు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : దళిత, గిరిజనులపై దుర్మార్గమైన దారుణమైన కులదురంకార దాష్టీకాలు పెరిగాయని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు గిరిజనులపై దాష్టీకాలు అత్యధికంగా నమోదవుతున్నాయని యర్రగొండ పాలెం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మెడ బలిమి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ (ఎన్సీఆర్బీ) వెల్లడించి ందని దళితులు గిరిజనులపై నేరాలు ఘోరాలు పేట్రేగిపోతు న్నాయని బీజేపీ పాలిత రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ లో అత్యధికంగా నేరాలు నమోదవుతున్నాయి. ఎస్సీ, ఎస్టీల పై దురాగతాల జాబితాలో ఈ రెండు రాష్ట్రాలు అగ్రస్థా నంలో ఉన్నట్లు జాతీయ నేరాల నమోదు బ్యూరో (ఎన్సీఆర్బీ) నివేదించింది యోగి ఆదిత్యనాథ్ పాలనలో ఉత్తరప్రదేశ్ లో గతేడాది షెడ్యూల్డ్ కులాలపై 15,368 నేరాలు జరిగాయని ఆ తర్వాత స్థానాల్లో రాజస్థాన్ (8,752), మధ్యప్రదేశ్ (7,733), బీహార్ (6,509) గా ఉన్నాయన్నారు.

యేసుక్రీస్తు బోధనలు అనుసరణీయం

జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ

విశాలాంధ్ర-దర్శి : లోక రక్షణార్థం మానవ రూపంలో జన్మించిన యేసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని ఆయన చూపిన మార్గం అనుసరణీ యమని జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. సోమవారం దర్శి పట్టణంలోని స్థానిక కళ్యాణ మండపంలో గ్రాండ్ సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అందులో పాల్గొని ప్రసంగించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకాయమ్మ మాట్లాడుతూ శాంతి, సౌభ్రాతృత్వాల మేలికలయిక క్రైస్తవ మతమని అన్నారు. పేదలను ఆదరించడం, అక్కున చేర్చుకొని సహాయపడాలన్న గుణాలు అలవర్చుకోవాలని అన్నారు. పాస్టర్ దేవ ప్రసాద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్శి పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవ సేవకుల పట్ల మా కుటుంబం ఎప్పుడూ విధేయతగా ఉంటున్నామని ప్రతియేటా క్రిస్మస్ సందర్భంగా నియోజకవర్గంలోని పాస్టర్లకు, పాస్టరమ్మలకు దుస్తులు పంపిణీ చేస్తున్నామని, అదే విధంగా ఈ ఏడాది కూడా డిసెంబర్ 21వ తేదీన దర్శి పట్టణంలో మా నివాసం వద్ద పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. నియోజకవర్గంలోని పాస్టర్లు, సంఘ సేవకులు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులపై సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా ఎస్పీ మల్లికగర్గ్
- జిల్లా పోలీస్ స్పందనకు 124 ఫిర్యాదులు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను తగిన పరిష్కార మార్గం చూపుటకు సోమవరం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ మల్లికగర్గ్ స్పందన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన పిటీషనర్ల లిఖితపూర్వక వినతులను జిల్లా ఎస్పీ స్వీకరించి వారితో మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలు సవివరంగా అడిగి తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై చట్టపరిధిలో దర్యాప్తు జరిపి త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ గారు వారికి భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలోని అధికారులతో ఎస్పీ గారు మాట్లాడి ప్రతి ఫిర్యాదుపై వెంటనే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, భాధితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చాలని ఎస్పీ ఆదేశించారు. స్పందన ఫిర్యాదులపై అలసత్వం వహించరాదని, అలాగే స్పందన పిర్యాదులపై తీసుకున్న చర్యలపై కూడా నివేదిక ఇవ్వవలసిందిగా అధికారులకు ఆదేశించారు. స్పందన కార్యక్ర మంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ఈ విధంగా ఉన్నాయి. యర్రగొండపాలెం కు చెందిన హెమ్లా నాయక్ అనే వ్యక్తి రూ..1,60,000 తీసుకొని ఉద్యోగం ఇప్పించకపోగా ఇచ్చిన డబ్బులు అడుగుతుంటే ఇవ్వకుండా మోసం చేసాడని పొన్నలూరు మండలానికి చెందిన ఒక మహిళా ఫిర్యాదు.చీటి పాట పేరుతో తన మరియు మరో 9 మంది వద్ద నుండి ఒంగోలులోని సాయి నగర్ కు చెందిన వసంత మరియు ఆమె బంధువులు 5 నెలలు పాటు నెలకు రూ.25,000 వరకు డబ్బులు కట్టించుకొని చీటి పాట డబ్బులు ఒక్కరికి కూడా చెల్లించకుండా కట్టిన డబ్బులు అడుగుతుంటే ఇవ్వడంలేదని ఒంగోలు, సాయి నగర్ కు చెందిన భాదితులు ఫిర్యాదు

భూహక్కు యాజమాన్య చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

విశాలాంధ్ర-కనిగిరి : ఏపీ భూహక్కు యాజమాన్య చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 512 జీవో 27/ 2023 ను రద్దు చేయాలని కోరుతూ సోమవారం కనిగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఎదుట న్యాయవాదులు రిలే దీక్ష చేశారు. భార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాశం పిచ్చయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకుని వచ్చిన జీవో ప్రజల హక్కులను కాలరాసే విధంగా ఉందని, ప్రజల ఆస్తి హక్కులు వాటి భద్రత గురించి న్యాయస్థానంలో పరిధిని తొలగించి, హక్కుల నిర్ధారించే అధికారం రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు కట్టబెట్టడం రాజ్యాంగ చట్ట వ్యతిరేకమన్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు వై బాలనారాయణ, బుర్రి శ్రీనివాసులు, న్యాయవాదులు హరిప్రసాద్, సుబ్బారెడ్డి, సుమేర్, కిషోర్, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.